జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం | 28 | ఏప్రిల్, 2025 | పేజీలు 4



# పార్టీ సంస్థాగత నిర్మాణంపై జిల్లా స్థాయి సమావేశం

**జిల్లా పి సి సి అబ్జర్వర్లు శాసనసభ సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, బత్తిన శ్రీనివాసరావు**

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఆదివారం స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా బ్లాక్,మండల, పట్టణ అధ్యక్షులతో మరియు ముఖ్య నాయకులతో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ శాసనసభ సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, బత్తిన శ్రీనివాసరావులు. ముందుగా రాష్ట్ర జాతీయ గీతాన్ని ఆలపించనైనది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పార్టీ సంస్థాగత నిర్మాణం లో భాగంగా ఖాళీగా ఉన్న అన్ని కార్పొరేషన్ సంస్థలకు అభ్యర్థులను ఖరారు చేయనున్నట్టు కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకుందని. తెలిపారు .గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఈరోజు జిల్లా స్థాయి సమావేశంలో ,గ్రామశాఖ, మండల, పట్టణ, బ్లాక్ స్థాయి కమిటీలకు సుమారు 5గురి పేర్లతో ప్రతిపాదనలు పంపాలని, అట్టివారు పార్టీ కొరకు అహర్నిశలు కష్టపడి పనిచేసేవారిని సూచించాలని, పార్టీ పదవులలో ఉండి పార్టీ కొరకు పనిచేయాలని, పని చేయలేనివారు స్వచ్ఛందంగా తప్పుకోవాలని కోరారు.అనంతరం రాష్ట్ర జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కో ఆర్డినేటర్ పులి అనిల్ కుమార్ గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణంపై సవివరంగా వివరించారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ

-మిగతా 2లో

# ఉగ్రవాద దాడులను ఖండించిన నగర కాంగ్రెస్ కమిటీ

**మృతులకు ఘన నివాళి.. కొవ్వొత్తులతో ర్యాలీ**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఆదివారం స్థానిక నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నగరంలో 9,10,11,12,13 వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుల్ల ఆధ్వర్యంలో రోటరీ నగర్ నుండి ఇల్లందు క్రాస్ రోడ్డు వరకూ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య పాల్గొని మాట్లాడుతూ...ఉగ్రమూకల దాడిలో అసువులు బాసిన

-మిగతా 3లో

# భూ సమస్యలపై భూభారతి అవగాహన సదస్సులు



**సత్తుపల్లి, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ భూభారతి సదస్సు లు నిర్వహిస్తున్న సందర్భంగా, సోమవారం నుండి రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయుటకు, భూ చట్టాలపై అవగాహన కల్పించేందుకు, భూమిపై హక్కు నమోదు సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలియజేశారు. సోమవారం ఉదయం 9:00 గంటలకు ఆంజనేయస్వామి గుడి దగ్గర ఉన్న రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ లోఈ కార్యక్రమాన్ని నిర్వహించబడుతుందని, వేంసూర్ మండలం కందుకూరులో ఫంక్షన్ హాల్ మధ్యాహ్నం 2:00 గంటలకు సాయి సింధు ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ఎంపీ శ్రీరామ సహాయం రఘురామిరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ లు హాజరవుతున్నారని అన్నారు. రైతులు చట్టాలపై అవగాహన తెలుసుకునేందుకు ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# అభివృద్ధికి మరోపేరు చేగొమ్మ గ్రామం

**గతంలో అభివృద్ధి నామమాత్రమే**

**అధైర్య పడొద్దు అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు**

**చెగోమ్మ గ్రామ అభివృద్ధి నా లక్ష్యం : కొండపర్తి**



**కూసుమంచి, ఏప్రిల్ 27, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దగ్గర నుండి బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేగొమ్మ గ్రామంలో నామమాత్రం అభివృద్ధి చెందగా ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ పాలనలో మన గ్రామం శరవేగంగా అభివృద్ధి చెందుతూ మండల కేంద్రం కూసుమంచి సరసన స్థానం పొందే స్థాయికి అతి త్వరలోనే చేరుతున్నదని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నెలకొండ పల్లి వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. చేగొమ్మ గ్రామంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో 18 డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు కాగా గ్రామంలో అప్పుడు వున్న బి ఆర్ యస్ పార్టీ నాయకులు, అర్హులకు కాకుండా ఎవరికీ మంజూరు చేశారో మనందరికీ బాగా తెలిసిన విషయమని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఆనాడు ఇచ్చిన డబ్బుల్ బెడ్ రూమ్ ఇండ్లలో కెసిఆర్ , ఆనాటి మంత్రి ఫొటోస్ పెడితేనే ఇండ్లు ఇస్తాము అని ఆనాటి బి ఆర్ యస్ నాయకులు అన్న రోజులను ఇప్పటికి గ్రామం లోని ప్రజలు ఇంకా మర్చి పోలేదని గుర్తుచేశారు. అప్పుడు వున్న బి ఆర్ ఎస్ నాయకులు, పేద వాళ్లకు, అర్హులైన వాళ్లకు ఇండ్లు ఇవ్వకుండా ఇప్పుడు గ్రామంలో కొంత మందికి మాయ మాటలు చెప్పి ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేస్తలేదని కొంతమంది ఆకతాయిలతో గ్రామం లో తప్పుడు ప్రచారం చేయిస్తూ బి ఆర్ ఎస్ నాయకులు తమ పబ్బం గడుపుతున్నరన్నారు. అప్పుడున్న ప్రభుత్వం లో రుణమాఫీ ఎంతమంది రైతులకు వచ్చింది, ఇప్పుడు ఎంత వచ్చిందో తెలుసునని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రస్తుతం జరిగిన లబ్దిని బేరీజు వేసుకోవాలని కోరారు.అప్పుడు దాన్యం కొనుగోలు ఏ రకంగా జరిగింది,వడ్ల తరుగు ఎంత తీశారు, ఇప్పుడు దాన్యం సేకరణ, బోనస్ తో జరిగిన లబ్దిని గుర్తు చేశారు. మహిళలకు ఉచితంగా బస్ ప్రయాణం, ఉచితంగా విద్యుత్, గ్యాస్ సబ్సిడీ

-మిగతా 4లో

# కాంటాల జాప్యం పై మండిపడ్డ రైతులు

### లారీ లకు అడ్డుగా పడుకుని నిరసన కొనుగోలు కేంద్రంలో ఇష్టారాజ్యంగా కాంటాలు జిల్లా అధికారులు స్పందించాలని రైతులు వేడుకోలు



**నేలకొండపల్లి, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి :** మండలం లోని రాజారాంపేట ప్రాథమిక సహకార సంఘం పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇష్టారాజ్యంగా కాంటాలు వేస్తున్నారని రైతులు మండిపడ్డారు. కేంద్రంలో కాంటాలలో జాప్యం చేస్తున్నారని రైతులు ఆదివారం కేంద్రం వద్ద ఆందోళన చేపట్టారు. గత నెల రోజులుగా కేంద్రంలో ధాన్యం ఆరబెట్టినప్పటికీ కాంటాలు వేయటం లేదని..మరి కొంత మందికి మాత్రం అప్పటికప్పుడే వచ్చిన ధాన్యం ను కూడ కాంటాలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం నిర్వహాకుల తీరును నిరసిస్తూ కేంద్రంలో నిరసన చేపట్టారు. అక్కడ ఉన్న లారీలను వెళ్లకుండా నేల పై పడుకుని అడ్డుకున్నారు. జిల్లా అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రం ను సందర్శించి సమగ్ర విచారణ చేసి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రంలో జరిగే అవకతవకలపై విచారణ చేయాల్సిందేనని రైతులు మండిపడ్డారు. అప్పటి వరకు లారీలను కదలనీయమని భీష్మించుకున్నారు. ఈ విషయం పై రాజారాంపేట సొసైటీ సీఈవో ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు.

## పహల్గాం ఉగ్రవాదుల దాడికి గంగారంలో కొవ్వొత్తులతో నిరసనలు



**సత్తుపల్లి, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) :** జమ్మూ కాశ్మీర్లో పహల్గాం లోజరిగిన ఉగ్రదాడి బాధాకరం అని కాల్పులు లో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని, మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, గంగారం సెంటర్లో ఎస్సీ,ఎస్టీ పరిరక్షణ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా అధ్యక్షులు శ్రీరామ వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ఆదివారం కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేపట్టినారు.అనంతరం మౌనం పాటించి, వందేమాతరం అంటూ జై భారత మాత కి జై శ్రీరామ్ అంటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమాయకులైన ప్రజలు పర్యాటకులను ఉగ్రవాదులు మత చిచ్చు పేరుతో పొట్టన పెట్టుకున్నారని, అటువంటి కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జనార్దన్ బాబు, వందనపు భాస్కరరావు, కన్నారావు,రాచమల్ల సత్యనారాయణ,కర్నాటి వెంకట్రావు,డీలర్ శ్రీను,గాంధీ, సుభాని, వెంకటేశ్వరరావు,సుగ్గుల బాబురావు,రాచమల్ల రాము తదితరులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా వీరన్నస్వామి జాతర



**నేలకొండపల్లి, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి :** మండలం లోని మోటాపురం గ్రామంలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న శ్రీ వీరన్నస్వామి జాతర ఆదివారం తో ముగిసింది. ఈ నెల 25, 26, 27 వరకు దేవాలయ కమిటి ఆధ్వర్యంలో జాతర అంగరంగ వైభవంగా జరిగింది. వీరన్న స్వామి విగ్రహం ను గ్రామంలో భారీ ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. జాతర ను తిలకించేందుకు భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. మూడు రోజుల పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ముగింపు రోజున భక్తులు అధిక సంఖ్యలో వీరన్నస్వామి ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ చావా కోటయ్య, ఏలూరి శ్రీనివాసరావు, రావెళ్ల కృష్ణారావు, చావా కిరణ్కుమార్, బెల్లం పుల్లయ్య, బీ.వెంకటేశ్వర్లు, బెల్లం వాసు, భాగం మురళీ, ఇంటూరి ఆశోక్, కృష్ణమూర్తి, చావా హరి, అప్పారావు, నంబూరి నారాయణ, పెద్దినేని నాగేశ్వరరావు, మందుల లక్ష్మయ్య, చావా ప్రవీణ్, బాగం హనుమంతరావు, ప్రభాకర్, రామారావు, వీరశేఖర్రావు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**కూసుమంచి, ఏప్రిల్ 27, (ప్రజా జ్యోతి) :** ఆనందం . ఆప్యాయత. గత జ్ఞాపకాలు. చిన్నపాటి భావోద్వేగం .వీటన్నింటికీ వేదికగా మారింది 2003 - 2005 ఇంటర్మీడియట్ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం.. కూసుమంచి మండల కేంద్రంలోనీ జేవీఆర్ కళాశాలలో 2003 - 2005 సంవత్సరాల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు 20 ఏళ్ల తరువాత అందరూ ఆదివారం మండలంలోని ఓ ప్రవేట్ ఫంక్షన్ లో ఒక చోటుకు చేరి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరిని ఒకరు ఆప్యాయతంగా పలకరించుకున్నారు . సరదాగా ఆటపాటలతో కాలక్షేపం చేసిన అనంతరం అందరూ కలిసి మంచి బోజనాలు చేసి , చివరిగా గ్రూప్ గా ఫొటోస్ తీసుకున్నారు.. తమకు చదువు చెప్పిన లెక్చరర్స్ నీ ఘనంగా సన్మానించారు. ఆత్మీయ సమ్మేళనంలో తమ తమ భావాలను పంచుకొని భావద్వేగానికి లోనయ్యారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరయ్య (కెమిస్ట్రీ ) రామకృష్ణారెడ్డి (ఫిజిక్స్) ,వీరభద్రం ,వసుపతి ,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మం తెలంగాణ భవనంలో పలువురు బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన నాయకులు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర, కందాళ, కొండబాల, చంద్రావతిలతో కలిసి తెలంగాణ భవన్ లో గులాబీ జెండా ఆవిష్కరణ చేశారు. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కందాళ ఉపేందర్ రెడ్డి,కొండబాల కోటేశ్వరరావు, చంద్రావతిలతో కలిసి ఖమ్మం తెలంగాణ భవన్ లో ఆదివారం ఉదయం గులాబీ జెండాను ఆవిష్కరించి ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో వాహనాలు వెంట రాగా బయలుదేరారు.ఈ సందర్భంగా వారంతా గులాబీ కండువాలు ధరించి తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించి "జై తెలంగాణ జైజై తెలంగాణ","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి"," జోహార్లు జోహార్లు తెలంగాణ అమరవీరులకు జోహార్లు" అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు. అలాగే, మార్గమధ్యంలో పాలేరు నియోజక వర్గంలోని పెద్ద తండా,పిండిప్రోలు తదితర చోట్ల బీఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఉప్పల వెంకటరమణ,గుండ్లపల్లి శేషగిరిరావు, తోట వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ సంస్థాగత నిర్మాణంపై జిల్లా స్థాయి సమావేశం

(మొదటి పేజీ తరువాయి..)

అద్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి మన జిల్లా నుండి అత్యధిక స్థానాలు అందించిన శ్రేణులకు పేరు,పేరున దన్యవాదాలు తెలిపారు, అదే విధంగా పార్టీ సంస్థాగత నిర్మాణంలో మీ అందరూ భాగస్వాములై ఈ ప్రక్రియ పూర్తి త్వరిత గతిన పూర్తి చేసి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ శ్రేణుల సత్తా చాటాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు సత్తుపల్లి శాసనసభ సభ్యులు మట్టా రాగమయి, వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాసు నాయక్, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు,పాలేరు నియోజకవర్గ జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కో ఆర్డినేటర్ రాష్ట్ర రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కో ఆర్డినేటర్ మన్నే సతీష్, రాష్ట్ర చేనేత, హస్త కళల అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ దొండపాటి వేంకటేశ్వరరావు,పి సి సి అదికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం,సిటీ కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు మహ్మద్ జావేద్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటి మేయర్ ఫాతిమా ముక్తార్ జోహార,జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, వేజెండ్ల సాయికుమార్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానుకొండ రాధాకిషోర్, రాష్ట్ర ఓ బి సి నాయకులు హారికా నాయుడు మరియు పి సి సి సభ్యులు, బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు, నగర కార్పొరేటర్లు, మాజి మున్సిపల్ చైర్మన్ లు,మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రజతోత్సవ ర్యాలీని ప్రారంభించిన రెడ్డెం వీర మోహన్ రెడ్డి..





**తల్లాడ, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి న్యూస్) :** బీఆర్ఎస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పార్టీ రజతోత్సవ మహాసభకు తల్లాడ మండలం నుండి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆదివారం భారీగా తరలి వెళ్లారు. ఈ సంద ర్భంగా ర్యాలీని తల్లాడ మండల పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి ప్రారంభించారు. తల్లాడ మండల వ్యాప్తంగా బస్సులు, వ్యాన్లు, కార్లలో పార్టీ పార్టీ నాయకులు, కార్యకర్తలు జెండాలను పట్టుకొని ర్యాలీగా బయలుదేరి మండల కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ర్యాలీని జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో ఈ రజతోత్సవ వేడుకలు ఎంతో వైభవంగా జరగనున్నాయని తెలిపారు. ఇప్పుడు రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ వైపే చూస్తున్నారని తెలిపారు. తల్లాడ మండలం నారాయణపురం గ్రామం నుండి పార్టీ కార్యకర్తలు కార్లలో, బస్సుల్లో భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మువ్వా మురళి, తల్లాడ పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు జి.వి.ఆర్, మాజీ ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వరరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ యూసఫ్, కిషోర్ రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వేసవి సెలవులలో పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

### కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి



**కూసుమంచి, ఏప్రిల్ 27, (ప్రజా జ్యోతి) :** వేసవి సెలవులు వచ్చిన సందర్భంగా పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా చెరువులు కాలువలు దగ్గరకు ఈత కోసమని పిల్లలను పంపించవద్దని పిల్లలు ఎటు వెళుతున్నారు ఏం చేస్తున్నారు అనేది గమనించాలని వారు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. మైనర్ పిల్లలకు టూవీల్లర్స్ ఇవ్వద్దని ఎలక్ట్రికల్ వస్తువులు సాధ్యమైనంతవరకు దూరంగా ఉంచాలని కోరారు. మిట్టమధ్యాహ్నం ఎండలు ఎక్కువ ఉన్న సమయంలో బయటకు వెళ్ళనివ్వకండి వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంటుందని అన్నారు. పిల్లలు మానసికంగా ఉల్లాసంగా ఉండటం కోసం సాయంత్రం పూట రెండు గంటలు వారితో సరదాగా సంతోషంగా గడపటానికి ప్రయత్నించండి అన్నారు. మీరు పని బిజీలో ఉండి పట్టించుకోకపోతే పిల్లలకు ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత రాదు కనుక మీ పిల్లల భవిష్యత్తు మీ పైనే ఆధారపడి ఉంటుందని వారు పేర్కొన్నారు. హాలిడేస్ అంతా సరదాగా సాగిపోవాలని కోరారు.

## పెవిలియన్ గ్రౌండ్ నందు పోటా పోటీగా వైద్య శిబిరాలు

### ఆనందోత్సవాలలో నడక సాధకులు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం, హైదరాబాద్ లోని వెల్నెస్ సెంటర్ ఆధ్వర్యంలో పెవిలియన్ గ్రౌండ్ నందు నడక సాదకులకు బాడీ ఫిట్ నెస్, కొలెస్ట్రాల్, పరిశీలించి తీసుకోవలసిన ఆహార నియమాలు తెలిపారు. అదేవిధంగా ఖమ్మం లోని శ్రీ రక్ష హాస్పిటల్ యాజమాన్యం నుండి డాక్టర్ గోంగూర వెంకటేశ్వరావు శ్రీరక్ష హాస్పిటల్ సిబ్బంది నడక సాదకులకు బిపి, షుగర్ లెవెల్స్ తదితర ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్నెస్, శ్రీరక్ష హాస్పిటల్ సిబ్బంది మాట్లాడుతూ సరైన జీవన సైలితోనే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, బైట ఫుడ్ తినరాదని,అలాగే పరిశుభ్రమైన నీటిని త్రాగాలి అని నడక సాదకులకు,పౌర సమాజానికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో వాకర్స్ కమిటీ అధ్యక్షులు రామనాథం,ప్రధాన కార్యదర్శి రాకం శ్యామ్ బాబు. ట్రెజరర్ విజయ కుమార్, నడకసాదకులు కార్మిక సంఘం నాయకులు మంద వెంకటేశ్వర్లు సురేష్ ,వెంకటేశ్వర్లు,వెంకట్ బాబు,సోమయ్య రమా శేఖర్,మంగా, పద్మలు పాల్గొన్నారు.



## ఉగ్రవాద దాడులను ఖండించిన నగర కాంగ్రెస్ కమిటీ


(మొదటి పేజీ తరువాయి..)



మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని తెలియజేశారు.వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తానమని చేస్తున్నట్లు అన్నారు.ఈ ఘటనకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని అమాయక ప్రజలను పొట్టపెట్టుకున్న ఉగ్రవాద సంస్థలను నిర్మూలన చేయాలని డిమాండ్ చేశారు.ఉగ్రదాడి బాధితులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉండి దాడికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సమయంలో దేశప్రజలు ఒక్కటై బాధిత కుటుంబాలకు నిలబడాలని కోరారు. 10వ డివిజన్ కార్పొరేటర్ చావ నారాయణరావు, 9 డివిజన్ కార్పొరేటర్ నాగుల్ మీరా 9వ డివిజన్ అధ్యక్షులు దొడ్డ ప్రవీణ్ 13వ డివిజన్ అధ్యక్షులు ఏలూరు రవికుమార్ 12వ రోజున అధ్యక్షులు దండా ప్రసాద్ 11వ రఅధ్యక్షులు ఫరీద్ ఖాద్రి బాబా భాష సుగుణ సిపిఐ పార్టీ నుంచి నాన్న బాల రామకృష్ణ, జాకీర్, భాష,జగదీష్, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పోటీలకు తల్లాడ విద్యార్థి దగ్గుల కార్తిక రెడ్డి..

### హర్షం వ్యక్తం చేసిన తల్లాడ మండల నాయకులు



**తల్లాడ, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి న్యూస్):** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఆగ్రాలో ఈ నెల 28వ తేదీ నుండి మే 1వ తేదీ వరకు నిర్వహించనున్న లాక్రోస్ 3వ జూనియర్, సీనియర్ నేషనల్ టోర్నీలో పాల్గొనే, తెలంగాణ జూనియర్, సీనియర్ జట్లకు వివిధ జిల్లాల క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఖమ్మంజిల్లా నుండి తల్లాడ పట్టణానికి చెందిన దగ్గుల రామకృష్ణారెడ్డి, విజయలక్ష్మి దంపతుల కుమార్తె దగ్గుల కార్తిక రెడ్డి ఎంపికైంది. హైదరాబాదులో విద్యనభ్యసిస్తున్న కార్తిక రెడ్డి చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తూ జాతీయ పోటీలకు ఎంపికైంది. ఖమ్మం జిల్లా నుండి కార్తిక రెడ్డి ఒక్కరే ఎంపిక కావటం తల్లాడ పట్టణానికి ఎంతో గర్వకారణం.

**మండల నాయకులు హర్షం..**

లిలాక్రోస్ జాతీయస్థాయి పోటీలకు తల్లాడ పట్టణానికి చెందిన దగ్గుల కార్తిక రెడ్డి ఎంపిక కావడం పట్ల తల్లాడ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జోనల్ చైర్మన్, తల్లాడ మాజీ విడిసి చైర్మన్ దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, దగ్గుల నరసింహరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, బిజెపి మండల అధ్యక్షులు చల్లా నాగులు, బీఆర్ఎస్ నాయకులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు జివిఆర్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



## నేడు జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** నేడు 2.30 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ (దిశ) కమిటి సమావేశాన్ని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, దిశ కమిటి చైర్మన్ రామసహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అట్టి సమావేశంలో జిల్లాలో నిర్దేశిత కేంద్ర పథకముల అమలులో ప్రగతి, చర్యలపై సమీక్షించనున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను పరామర్శించిన చావ శివరామకృష్ణ



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలో ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియ జేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు చావ శివరామకృష్ణ. వివరాల్లోకి వెళితే పిండిప్రోలు గ్రామా నివాసి అయిన రావూరి సురేందర్ ఇటీవల అనారోగ్య కారణంతో చనిపోవడం జరిగింది, అలాగే కేశవాపురం గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఉన్నం వీరయ్య సతీమణి స్వాతంత్ర సమరయోధురాలు ఉన్నం భారతమ్మ అనారోగ్య కారణంతో శనివారం ఉదయం 6 గంటలకు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ వారితో పాటు కార్యక్రమంలో పాల్గొన్న మండల నాయకులు తాటికొండ కిరణ్, సిరిగద్దె ఉపేందర్, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## వరంగల్ బహిరంగ సభకు వెళ్తున్న బిఆర్ఎస్ శ్రేణుల బస్సులను అడ్డుకున్న ఆర్డీవో



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మీదుగా వరంగల్ బిఆర్ఎస్ బహిరంగ సభకు వెళ్తున్న టిఆర్ఎస్ శ్రేణుల బస్సులను అడ్డుకున్న ఆర్డీవో, పోలీసులు. విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య సంఘటన స్థలానికి చేరుకుని ఆర్టీవో, సిబ్బందిపై పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులను అడ్డుపెట్టుకొని వరంగల్ సభకు వెళుతున్న బిఆర్ఎస్ అభిమాన నాయకులను, కార్యకర్తలను అధికార కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారులు అడ్డుకోవడం సరైన పద్ధతి కాదని బిఆర్ఎస్ అభిమాన ప్రభంజనాన్ని ఎవరు అడ్డుకోలేరని అన్నారు. తదుపరి దగ్గరుండి నిలుపుదల చేసిన బస్సులను కార్యకర్తలను సభకు తరలించారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా డ్రైవర్ల సంఘం కార్యవర్గ సమావేశం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆదివారం జరిగిన కార్యవర్గ సమావేశంలో. ఫాల్గాంలో టూరిస్టుల పై. ఉగ్రవాదులు చేసిన దాడిలో. మరణించిన డాక్టర్ పద్మశ్రీ వనజీవి రామయ్య మనశ్శాంతికై నివాళులర్పించడం జరిగింది. సంఘం అధ్యక్షులు పెండింగ్ బిల్లుల మీద పి ఆర్ సి మీద. ప్రభుత్వానికి జేఏసీ తరఫున ఒత్తిడి తేవాలని సభాముఖంగా సభ్యుల ముందు విన్నవించారు.. కార్యవర్గ సమావేశంలో డ్రైవర్ సోదరులు రిటైర్డ్ అయిన డ్రైవర్ సభ్యులు. కి. సన్మానం చేయడం జరిగినది సిటిఓ ఆఫీస్ నుంచి గోపి వెంకన్న మున్సిపల్ కార్పొరేషన్ నుంచి భద్రయ్య డిఆర్డిఏ కొత్తగూడెం నుంచి ఎం శ్రీనివాసరావుని. సన్మానించడం . జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ అధ్యక్షులు జిల్లా ముఖ్య సలహాదారులు వీజీకే మూర్తి . హౌస్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ ఎండి సలీం . ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ దాసరి.. భద్రాద్రి జిల్లా కన్వీనర్ వనమా శ్రీనివాసరావు కో కన్వీనర్ కోటేశ్వరరావు.వైస్ ప్రెసిడెంట్ లింగంపల్లి. గంగన్న గారు. అధ్యక్షులు జి రాములు,జి నాగరాజు గౌరవ సలహాదారులునరసింహారావు, జిల్లా కోశాధికారీ. స్ వి..ప్రసాద్. టౌన్ అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి గారు. టౌన్ ఉపాధ్యక్షులు. ఎస్.కె. ఉస్మాని అలీ. ప్రచార కార్యదర్శి . గొల్లపూడి. .సుధాకర్. సిహెచ్.నరసింహారావు . బండ్ల నరసయ్య . అబ్బు రాములు . మిగతా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి మరోపేరు చేగొమ్మ గ్రామం



**(మొదటి పేజీ తరువాయి..)**

ఎలా అమలు అవుతుందో గ్రామస్థులకు తెలియని విషయం కాదని అన్నారు. ఈ నాడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతీ ఇంటికి ప్రయోజనం కలిగి ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నారని తెలిపారు.గతంలో ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఇప్పుడు త్వరలో ఇండ్లు మంజూరు చేసేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని చెప్పారు. గ్రామంలో సీసీ రోడ్లు,తారు రోడ్లు ఇంకా ఇతర అభివృద్ధి పనులకు ఈ 15 నెలల కాలంలో 12కోట్ల రూ. నిధులు ఒక్క కూసుమంచి మండలం లో చెగోమ్మ గ్రామానికి ఖర్చు చేశారని గ్రామం నుండి నాలుగు మూలల ఏ గ్రామానికి వెళ్లినా తారు రోడ్డు వేయించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. తక్కువ కాలంలో ఇంత అభివృద్ధి జరుగుతుంటే ప్రజా ప్రభుత్వం పై నింద లు వేయటం వాళ్ళ ఆత్మభిమానానికి వదిలేస్తున్ననని ధ్వజమెత్తారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఎంపీ రామ సహాయం రఘు రాంరెడ్డి ఆధ్వర్యంలో వారి సంపూర్ణ సహకారంతో అభివృద్ధి, సంక్షేమం షరవేగంగా దూసుకొని పోతుందని ప్రశంసించారు. కొద్ది మంది పెత్తందార్లు తమ కళ్ళ ముందే జరుగుతున్న అభివృద్ధిని చూడలేక తమ మనుగడ ఎక్కడ పోతుందో అని కండ్లు లేని కాభోదులుగా మమల్ని ప్రభుత్వన్ని విమర్శిస్తున్నారని, ఇంకో రెండు నెలల్లో అర్హతే ప్రమాణికంగా తీసుకొని గ్రామ ప్రజలందరికి ఇంది రమ్మ ఫలాలు అందుతాయని దానికి మీ వంతు సహకారం అందజేసి నైతిక మద్దతునిచ్చి, ఇందిరమ్మ ప్రభుత్వానికి అండగా నిలువాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, మాజీ సర్పంచ్ రెడ్డి మల్ల రమణమ్మ వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ బత్తుల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు బోలికొండ శ్రీనివాస్, నాగన్న, నర్ర కోటయ్య,మొక్క వీరభద్రం,మద్దినేని వెంకన్న, మోహన్ రావు, షేక్ బాబు, రెబ్బలపల్లి రామాచారి, తదితర నాయకులు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దారులన్నీ ఎల్కతుర్తి వైపే..

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి భారీ సంఖ్యలో వెళ్లేందుకు ఆయా మండలాల పార్టీ శ్రేణులు సన్నద్ధమయ్యాయి. ప్రతీ గ్రామం నుంచి బస్సులు బయలుదెరేలా, ఒక్కో బస్సుకు ఇద్దరు చొప్పున ఇన్‌చార్జులు ఉండేలా ఏర్పాట్లు చేసుకున్నారు. సభ ప్రారంభానికి ముందే ప్రాంగణానికి చేరుకునేలా ఇన్‌చార్జులు రూట్‌మ్యాప్‌ను సిద్ధం చేశారు. రజతోత్సవ సభ విజయవంతం కోసం పక్షం రోజులుగా ఉమ్మడి జిల్లాలో పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మాజీ ఎంపీలు నామా నాగేశ్వరరావు, మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, సండ్ర వెంకట వీరయ్య, కందాళ ఉపేందర్‌రెడ్డి, హరిప్రియానాయక్, మెచ్చా నాగేశ్వరరావు, బానోత్ మదన్‌లాల్, బానోతు చంద్రావతి, తాటి వెంకటేశ్వర్లు, కొండబాల కోటేశ్వరరావు, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు తదితరులు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి శ్రేణులను సన్నద్ధం చేశారు. బీఆర్ఎస్ ఆవిర్భావం, పాతికేళ్ల ప్రస్థానం, తెలంగాణ సాధన, పార్టీ అధినేత కేసీఆర్ కృషి వంటి అంశాలుబీ తెలంగాణను కాపాడుకునేం దుకు చేపట్టబోయే భవిష్యత్ కార్యాచరణ వంటి విషయాలపై సభ జరుగనున్న నేపథ్యంలో కార్యకర్తల్లో నూతనోత్సాహం నెలకొంది. ఈ క్రమంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి గ్రామం లోనూ బీఆర్ఎస్ దిమ్మెలు నిర్మించేలా ప్రణాళిక రూపొందించారు. ఆదివారం ఉదయం సభకు బయలు దేరే ముందు పార్టీ దిమ్మెలపై గులాబీ జెండాలను ఆవిష్కరించనున్నారు. ఆ తరువాత బస్సులు, ప్రత్యేక వాహనాల్లో బయలుదేరి సభకు వెళ్లనున్నారు. ఎండకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు బస్సులు, వాహనాల్లో మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు ఏర్పాటు చేస్తున్నారు. సభా ప్రాంగణానికి సులభంగా చేరుకునేందుకు ప్రత్యేక రూట్‌మ్యాట్ రూపొందించారు. సభా ప్రాంగణం సమీపంలో భద్రాద్రి జిల్లా నుంచి వెళ్లే వాహనాలకు ఒక జోన్‌లో, ఖమ్మం జిల్లా నుంచి వెళ్లే వాహనాలకు మరో జోన్‌లో పార్కింగ్‌ను ఏర్పాటుచేశారు. పార్టీ రజతోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉదయం ఖమ్మంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి ఎల్కతుర్తి సభకు పయనం కానున్నారు. అలాగే, నియోజకవర్గాల నుంచి కూడా ఇన్‌చార్జులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కలిసి సభకు బయలుదేరనున్నారు. రజతోత్సవ సభ ప్రాధాన్యాన్ని వివరిస్తూ మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నేతృత్వంలో ఖమ్మంలో పెద్ద ఎత్తున వాల్‌రైటింగ్ చేపట్టారు. వాల్‌పోస్టర్లు అంటించారు. ప్రతి గ్రామంలోనూ పోస్టర్లు, వాల్‌రైటింగ్‌లు ఉండేలా పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ సమన్వయం చేశారు. పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు కూడా నేతలతో కలిసి ఐదు నియోజకవర్గాల్లో పర్యటించి విస్తృతంగా ప్రచారం చేశారు. ఎల్కతుర్తి సభకు వెళ్లేందుకు ఖర్చుల కోసం శ్రమదానం కూడా చేశారు.

